**STUAP**

**రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్**

**The State Teachers' Union, Andhra Pradesh**

STU

H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959


# కాంపెన్సేటరీ క్యాజువల్ సెలవు ( C.C.L's) పై వివరణ


**డి.దేవరత్నం** 9949407437 ZPHS BRAHMANAPALLI **షేక్ మహమ్మద్‌రఫీ** 929079484 MPMPS(SRPT) PIDUGURALLA


15 రోజులకు మించని దసరా, సంక్రాంతి సెలవులకు (షార్ట్ టెర్మ్) మధ్యకాలంలో గాని లేదా ఏదైన ప్రభుత్వ సెలవుదినాలలో రెండవ శనివారం, ఆదివారంతో సహా వినియోగించుకొనుటకు వీలు లేకుండా నిరోధించబడి ఉపాధ్యాయులను ఎన్యుమరేషన్, ఓటర్ల జాబితా తయారీ, సెన్సస & ప్రభుత్వ కార్యక్రమాలకు, విధి నిర్వహణలో భాగంగా వృత్యంతర ట్రైనింగ్స్‌కు, వివిధ పరీక్షల ఇన్విజలటర్స్‌గా & ఇతర డ్యూటీలకు వినియోగించుకొనిన సదరుకాలానికి గాను పరిహారంగా / ప్రత్యామ్నాయంగా మరొక పనిదినాన్ని నిబంధలనకు అనుగుణంగా సెలవుగా వినియోగించుకొనడాన్ని **కాంపెన్సేటరీ క్యాజువల్ సెలవు** అందురు.

1. **Memo NO.13112 Accounts/67-2, Dt.01-03-1958 of Finance Department.**
2. **Memo No.934/Poli-B/63-2, GA(Poll.B)Deptt. Dated:23/04/1963.**
3. **G.O.Ms.No. 50 Panchayat Raj Deptt., Dated: 01-02-1968.**
4. **G.O.Ms.No.35 Education Deptt., Dated:16/01/1981.**

## వినియోగించుకొనుటకు పాటించవలసిన నిబంధనలు

1.మందుగా ఈ సెలవును వినియోగించుకొనుటకు సదరు కాలము రిజర్వుచేసి మంజూరు చేయుటకు సంబంధిత అధికారులకు అనుమతిని ఇచ్చు జనరల్ ఉత్తర్వులను **Memo NO.13112 Accounts/67-2, Dt.01-03-1958 & G.O.Ms.No.35 Education Dated:16/01/1981** ప్రకారంగా ఆయా మేనేజ్‌మెంట్లు వారు జారీ చేయవలసి యున్నది. ఉదా:ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారులు / ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజూరు చేయుటకు అనుమతిని సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి వారు జనరల్ ఉతర్వులు ఇవ్వవలసియున్నది.

2.ఈ సెలవులను పనిచేసిన దినముల నుండి 6 నెలలోపు గాని లేక యాజమాన్యం అనుమతించినప్పటి నుండి 6 నెలల లోపు గాను మాత్రమే వాడుకొనవచ్చును. ఈ సెలవు ఖాతాను ప్రత్యేకంగా రిజిష్టరును నిర్వహించవలెను.

3.ఈ సెలవులను కాలెండరు సం॥లో మొత్తము 10 రోజులకు మించకుండా ఎాడుకోవచ్చు. ఎట్టి పరిస్థితులలో ఒకేసారి 7 రోజులకు మించి జమ చేయకూడదు.

4.ఈ సెలవులను సాధారణ సెలవులు, ప్రత్యేక సాధారణ సెలవలు, అప్షనల్ సెలవులు, ప్రభుత్వ సెలవు దినములతో కలిపి వాడుకొనవచ్చు. కాని మొత్తం సెలవు కంటిన్యూగా 10 రోజులకు మించరాదు.

5. Memo No.934/Poli-B/63-2, GA(Poll.B)Deptt. Dated:23/04/1963 ప్రకారంగా ఈ సెలవును ఉద్యోగి ఖాతాలో సాధారణ క్యాజువల్ సెలవులు ఉన్నప్పటికి కూడా వినియోగించుకొనవచ్చును.

6. **G.O.Ms.No. 50 Panchayat Raj Deptt., Dated: 01-02-1968** ప్రకారంగా **లోకల్‌బాడీ ఉద్యోగులకు** కూడా వర్తింపచేశారు.

***రాష్ట్రోపాధ్యాయ సంఘం,ఆంధ్రప్రదేశ్,గుంటూరు జిల్లా వారియొక్క అభినందనలతో...*** Ratnam-Rafi